



# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

గురువారం 22 జనవరి 2026 పేజీలు 8


# నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయం

- రూ.కోటి 15 లక్షలతో సీసీ రోడ్డు పనులు ప్రారంభం
- రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి



**మక్తల్ సూర్యన్యూస్:** నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయమని రాష్ట్ర పశుసంవర్ధక క్రీడల శాఖ మంత్రి డాక్టర్ వాకిటి శ్రీహరి అన్నారు. మక్తల్ పట్టణంలోని 7వ వార్డులో మశమ్మ దేవాలయం నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వెనక వరకు రూ.25 లక్షల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులకు మంత్రి భూమి పూజ చేశారు. అదేవిధంగా మున్సిపాలిటీ పరిధిలోని చందాపూర్ గ్రామంలో రూ.90 లక్షల వ్యయంతో చేపడుతున్న సీసీ రోడ్డు సైడ్ డ్రైనేజీ పనులకు మంత్రి భూమి పూజ చేసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ నియోజకవర్గ అభివృద్ధే నా ధ్యేయమని అన్నారు.గత పాలకుల నిర్లక్ష్యం ప్రత్యేకించి పదేళ్ల బిఆర?స్ పాలనలో నియోజకవర్గం అభివృద్ధిలో నిర్లక్ష్యానికి గురైందని అన్నారు.ఎంత సేపు సొంత లాభాలు తప్ప నియోజకవర్గ అభివృద్ధి గత పాలకులు పట్టించుకోలేదని ఆయన ధ్వజమెత్తారు. మక్తల్‌లో ఎక్కడ చూసినా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలే కనిపిస్తాయి అన్నారు. గడిచిన రెండేళ్ల కాలంలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఆధ్వర్యంలో ఒక వెయ్యి 35 కోట్ల రూపాయల వ్యయంతో పలు అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. అందులో భాగంగా మక్తల్ మున్సిపాలిటీ పరిధిలో రెండు ప్రాంతాల్లో ఒక కోటి 15 లక్షల రూపాయలతో చేపడుతున్న సీసీ రోడ్డు డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసుకోవడం జరిగిందన్నారు. అంతేకాకుండా మున్సిపాలిటీ పరిధిలోని అన్ని వార్డుల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ తాగునీటి పైప్ లైన్ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయని తెలిపారు. మక్తల్ నియోజకవర్గ కేంద్రంతో పాటు నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ఆదర్శ నియోజక వర్గంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధికి అవసరమైన

మిగతా 2లో



# రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతకు కృషి
- రైతులకు సబ్సిడీ వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ
- దేశానికి అన్నం పెట్టే వాడు రైతు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి



**ధరూర్ సూర్యన్యూస్:** మండలకేంద్రములో రైతువేదిక నందు జోగులాంబ గద్వాల జిల్లా వ్యవసాయశాఖ అధికారులు ఆధ్వర్యంలో వ్యవసాయ యాంత్రీకరణ పథకం రాయితీపై యంత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు.ధరూర్ మండలంలోని అర్హులైన లబ్ధిదారులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా పత్రమును వ్యవసాయ యాంత్రీకరణ పథకం ద్వారా వ్యవసాయం యంత్రాల పంపిణీ చేశారు ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశానికి అన్నం పెట్టేవాడు రైతు వ్యవసాయరంగంలో ప్రస్తుతం టెక్నాలజీకి సంబంధించిన యంత్రాలను ఉపయోగించిరైతులు వ్యవసాయం చేయడం జరుగుతుంది. వారికి ప్రభుత్వం తరపున సబ్సిడీ లో వ్యవసాయ

మిగతా 2లో

# రోడ్డు ప్రమాదాల నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన

## జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్





**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలి. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026, రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యం, 'డ్రంక్ అండ్ డ్రైవ్ - అరైవ్ అండ్ లైవ్' నినాదంతో అవగాహన ర్యాలీ ని బుధవారం నిర్వహించారు. నాగర్‌కర్నూల్ జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, జిల్లాలో రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ప్రజల్లోరహదారి భద్రతపై అవగాహన పెంపొందిం చడమే లక్ష్యంగా నిర్వహిస్తున్న జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026ను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి, జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ సంయుక్తంగా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా 'డ్రంక్ అండ్ డ్రైవ్ -- అరైవ్ అండ్ లైవ్' అనే నినాదంతో విద్యార్థులు, పోలీస్ సిబ్బంది కలిసి భారీ అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ పోలీస్ హెడ్?క్వార్టర్స్ నుంచి ప్రారంభమై అంబేద్కర్ చౌరస్తా వరకు కొనసాగింది. ర్యాలీ సందర్భంగా రోడ్డు భద్రతా నినాదాలు చేస్తూ ప్రజలను చైతన్యపరిచారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ దేశంలో ప్రతి గంటకు సగటున 55 రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సర్వేలు వెల్లడిస్తున్నాయని తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్?ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, ర్యాష్ డ్రైవింగ్ వంటి నిర్లక్ష్య చర్యల వల్ల ప్రమాదాలు ఎక్కువవుతున్నాయని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాలు మరణాలకు ప్రధాన కారణంగా మారాయని, ముఖ్యంగా యువకులే ఎక్కువగా బారిన పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్ డ్రైవర్లు సీట్ బెల్ట్ కట్టుకోవాలని సూచించారు. ప్రమాదాలు రోజువారీ జీవితంలో సాధారణంగామారిపో తున్నాయని, ప్రతిఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రమాదానికి గురైన వారికి తక్షణ వైద్యసేవలు అందించడం వైద్యశాఖ బాధ్యత అని గుర్తు చేస్తూ, సామాజిక స్పృహతో కుటుంబాలను దృష్టిలో ఉంచుకుని వాహనాలు నడిపితే ప్రమాదాలు గణనీయంగా తగ్గుతాయని తెలిపారు. ఎమ్మెల్యే రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యం ఎంత ముఖ్యమో డ్రైవింగ్?లో జాగ్రత్త కూడా అంతే ముఖ్యమని అన్నారు. మద్యం సేవించకుండా, ట్రాఫిక్ నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని ప్రజలకు సూచించారు.ఒక చిన్న నిర్లక్ష్యం వల్ల ప్రమాదం జరిగితే

మిగతా 2లో

## ప్రభుత్వ ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)



యాంత్రీకరణ పథకం ద్వారా అర్హులైన రైతులకు సబ్సిడీ ద్వారా అందజేయడం జరుగుతుంది. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతుల సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతుల అభ్యున్నతకు కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. గతంలో కూడా రైతులకు వ్యవసాయ పనిముట్లను అందించడం జరిగింది. అదేవిధంగా రైతులకు వ్యవసాయ ఉచితంగా విద్యుత్ అందజేస్తూ రైతులకు సబ్సిడీ ద్వారా వ్యవసాయ పనిముట్లను అందజేయడంతో రైతులు మంచి పంటలను పండించి రైతులకు మంచి గిట్టుబాటు ధర వచ్చే విధంగా ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. భవిష్యత్తులో కూడా వ్యవసాయ రంగంలో రైతులు తెలంగాణ రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలిచే విధంగా కృషి చేయాలని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్ జిల్లా గ్రంథాలయ మాజీ ఛైర్మన్ జంబు రామన్ గౌడు, మాజీ ఎంపీపీ విజయ్ మాజీ వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, మాజీఆలయం కమిటీ చైర్మన్ వెంకట్రామిరెడ్డి, ఉపసర్పంచ్, నాయకులు శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాములు, రంగస్వామి, యుగంధర్ గౌడ్, జిల్లా వ్యవసాయశాఖ అధికారులు సక్రియ నాయక్, సంగీతలక్ష్మి మండల వ్యవసాయ అధికారిని శ్రీలత మరియు ఏఈఓ లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నియంత్రణ, రహదారి భద్రతపై అవగాహన

(మొదటిపేజీ తరువాయి)





కుటుంబాలు వీధిన పడే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. హెల్మెట్, సీట్ బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం, గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని యువతను కోరారు. నియమాలు ఉల్లంఘించేవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేస్తూ, డ్రంక్ అండ్ డ్రైవ్ రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణమని అన్నారు. యువత అవగాహన పెంచుకొని సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు. సోషల్ మీడియా శక్తివంతమైన మాధ్యమమని దానిని మంచికి ఉపయోగిస్తూ రోడ్డు భద్రత, డ్రంక్ అండ్ డ్రైవ్ వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని అన్నారు. రోడ్డు ప్రమాదాలు జరగకుండా యువత సోషల్ మీడియా ద్వారా విస్తృత ప్రచారం చేపట్టి సమాజంలో మార్పుకు దోహదపడాలని కోరారు. ఈ తరహా కార్యక్రమాలు ప్రమాదాలను తగ్గించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. జిల్లా ఎస్పీ డా. సంగ్రామ్ సింగ్ పాటిల్ మాట్లాడుతూ,నా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపితే కేవలం తమకే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ప్రమాదం ఏర్పడుతుందని అన్నారు. ప్రమాదాల వల్ల కుటుంబాలు రోడ్డున పడే పరిస్థితులు ఎదుర్కొంటున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఆటోలు, ప్రైవేటు వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించకుండా అవగాహన కల్పించాలని సూచించారు. వాహన లైసెన్సులు జారీ చేసే సమయంలో డ్రైవింగ్ నైపుణ్యాన్ని తప్పనిసరిగా పరిశీలించాలని రవాణాశాఖ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ కాలేజీ విద్యార్థులు ప్రదర్శించిన నాటకం ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, బాధితుల ప్రాణరక్షణపై అందరినీ ఆలోచింపజేసింది. అలాగే ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులు హెల్మెట్ ప్రాముఖ్యతపై ప్రదర్శించిన నాటకం ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంది. ఈ సందర్భంగా సాంస్కృతిక శాఖ కళాకారులు రోడ్డు భద్రతపై పాటలు పాడి ప్రేక్షకులను అలరించారు. కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ వెంకటేశ్వర్లు, డీటీఓ బాలు, డీఎస్పీ శ్రీనివాస్, డీఎంహెచ్ఓ రవి నాయక్, పోలీస్ అధికారులు, వివిధ కళాశాలల విద్యార్థులు, ప్రజాప్రతినిధులు, స్థానికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎస్బిఐ బ్రాంచ్ వినియోగ సేవ కేంద్రం ప్రారంభం



**వెల్దండ సూర్యన్యూస్:** మండలపరిధిలోని పోతేపల్లి గ్రామంలో మినీ ఎస్బిఐ సేవా కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ కొండల్ యాదవ్ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ ప్రజలకు చేరువలో ఎస్బిఐ సేవలు రావడం ఆనందంగా ఉందని ఆయన తెలిపారు, ఖాతాదారులు బ్యాంకింగ్ సేవలు వినియోగించుకోవాలని సర్పంచ్ కొండల్ యాదవ్ సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు. అశోక్ కుమార్. శివ. డీలర్ వెంకటయ్య. వావిళ్ళ కొండలు. శివ. సైదయ్య. బాలస్వామి. తిరుపతయ్య. శ్రీను. బుషరాజు. దేవేందర్. శరత్. శివ తదితరులు ఉన్నారు.

## ఎస్సై మరియు ఎంపీడీవోకు, తహసిల్దార్‌కు సన్మానం



**కోడేరు, సూర్య న్యూస్:** మండల కేంద్రానికి నూతనంగా వచ్చిన ఎస్సై వేణుగోపాల్‌ను మరియు ఎంపీడీవో వెంకటేశ్వర్లు ను మరియు తహసిల్దార్ విజయ్ కుమార్‌ను కలిసి తీగలపల్లి సర్పంచ్ దేవరపాగ సురేష్ సన్మానించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివారెడ్డి, బిఆర?స్ పార్టీ గ్రామ అధ్యక్షులు కే భాస్కర్ రెడ్డి, ఎక్స్ విండో డైరెక్టర్ కె జనార్దన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, సీనియర్ కార్యకర్తలు శేషయ్య, ఎల్లయ్య, రమేష్, పర్వతాలు, శివ, బాలయ్య, రాములు, పబ్బతి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరిపై కేసు నమోదు

**గోపాల్పేట సూర్య :** మండల పరిధిలోని బుద్ధారం పాటిగడ్డ తాండ చెందిన మోహన్ దాస్ మన్య నాయకులపై కేసు నమోదు చేసి కేసు నమోదు చేసినట్లు ఎస్సై జగన్మోహన్ తెలిపారు తాండాకు చెందిన ఆంగోత్ అలీ భాయ్ ఇంటి దగ్గర కు వెళ్లి మోహన్ దాస్ మన్య నాయకులు ఆమెతో దురుసుగా ప్రవర్తించారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## నియోజకవర్గ అభివృద్దే నా ధ్యేయం

(మొదటిపేజీ తరువాయి)

నిధులు కేటాయించడం జరుగుతుందన్నారు. పూర్తిస్థాయి లో అభివృద్ధిపర చడం జరుగుతుందని అందుకు ప్రతి ఒక్కరూ సహకరించవల సిందిగా మంత్రి వాకిటి శ్రీహరి విజ్ఞప్తి చేశారు. అభివృద్ధిని కోరు కునేవారు ఎవరైనా మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని ఆదరించి గెలిపించాల్సిందిగా మంత్రి విజ్ఞప్తి చేశారు. మీ అందరి ఆశీర్వాదంతోనే అభివృద్ధికి అవసరమైన నిధులు తీసుకొస్తున్నామని మరింత అభివృద్ధి కోసం మీ అండ దండ కావాలని మంత్రి విన్నవించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు గవినోళ్ళ బాలకృష్ణారెడ్డి, కట్టా సురేష్ కుమార్ గుప్తా, బి .గణేష్ కుమార్, బోయ రవికుమార్, కోళ్ళ వెంకటేష్, సాలంబిన్ ఉమర్ బస్రవి, నీల గౌడ్, గోవర్ధన్ బి. శంషుద్దీన్, కావాలి శ్రీహరి, వల్లంపల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు టీచింగ్ డైరీ ప్రకారం విద్యాబోధన చేయాలి

### - ఎంఈఓ బషీర్ అహ్మద్



**లింగాల సూర్య న్యూస్ :** విద్యార్థులకు చదువు పట్ల ఆసక్తి కలిగే విధంగా ఉపాధ్యాయులు బోధనోపకరణముల సహకారంతో టీచింగ్ డైరీ ప్రకారం విద్యా బోధన చేయాలని ఎంఈఓ బషీర్ అహ్మద్ అన్నారు. బుధవారం మండలంలోని అప్పాయిపల్లి, ఎంసీ తాండ పాఠశాలలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇందులో భాగంగా పాఠశాలకు సంబంధించినటువంటి అన్ని రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా ఎఫ్ ఆర్ ఎస్ అటెండెన్స్ 100% నమోదయ్యే విధంగా చూడాలని మరియు పాఠశాలకు ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా హాజరయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ ప్రణాళిక బద్ధంగా విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులు చదువులో రాణించగలరని అన్నారు. అదేవిధంగా మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## యువ నాయకత్వం దేశానికి శుభ పరిణామం

### - బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు



**నారాయణపేట జిల్లా ప్రతినిధి సూర్య న్యూస్ :** భారతీయ జనతా పార్టీ జాతీయ అధ్యక్షుడిగా యువనేత నితిన్ నవీద్ ను ఎన్నుకోవడం దేశానికి శుభ పరిణామం అని నారాయణపేట జిల్లా బిజెపి లీగల్ సెల్ కన్వీనర్ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ నందు నామాజీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జాతీయ బిజెపి అధ్యక్షుడు గా ఎన్నికైన నితిన్ నవీద్ కు శుభాకాంక్షలు తెలిపారు. కాగా బిజెపి లో సామాన్య కార్యకర్త సైతం పార్టీ జాతీయ అధ్యక్షుడు గా,దేశ ప్రధానిగా అయ్యే అవకాశం ఒక్క బిజెపి లోనే సాధ్యమని అన్నారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ తనకు బాస్ నితిన్ నవీద్ అని చెప్పడం పార్టీలో ఉన్న క్రమశిక్షణకు నిదర్శనమని అన్నారు. జాతీయ పార్టీ అధ్యక్షుడు గా నితిన్ నవీద్ ఎంపిక కావడం కుటుంబ రాజకీయాలకు తావులేదని పార్టీ నిరూపించిందని అన్నారు. నితిన్ నవీద్ సారధ్యంలో బిజెపి మరింత పటిష్టం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

## రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేయాలి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** బీజేపీ జాతీయ అధ్యక్షుడిగా నితిన్ నబిన్ ఎన్నికైన సందర్భంగా పెబ్బేరు పట్టణంలో బీజేపీ నాయకులు బుధవారం స్వీట్లు పంపిణీ చేశారు. పట్టణ అధ్యక్షుడు కావలి క్రాంతికుమార్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరిగాయి. నితిన్ నబిన్ సారథ్యంలో మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ ఘనవిజయం సాధిస్తుందని నేతలు రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు పురుషోత్తంరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ గౌని వేమారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. త్వరలో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో పెబ్బేరు మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు రాఘవేంద్ర గౌడ్,జిల్లా అధికార ప్రతినిధి కంచ ఆంజనేయులు,జిల్లా కౌన్సిల్ సభ్యులు రంగస్వామి గౌడ్, సీనియర్ నాయకులు కార్తీక్ చారి,గోనెల అరవింద్,శీను, చింతకాయల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మా భూమి మాగ్గావాలే

**మూసపేట, సూర్య న్యూస్:** మూసాపేట గ్రామంలో సర్వేనెంబర్ 77/2 లో గల తమ పూర్వీకుల పట్టా స్థలంలో  జిల్లా ఏడి సర్వే ఆధారంగా స్థలాన్ని స్వాధీనం చేసుకోవడానికి వెళ్లిన తమను గ్రామ సర్పంచ్ తో పాటు, కార్యదర్శి ఇతరులు బలవంతంగా అడ్డుకోవడం అన్యాయమని బాధితులు పత్రిక ప్రకటన ద్వారా ఆరోపించారు. మూసాపేట మండలంలోని మూసాపేట గ్రామంలో సర్వేనెంబర్ 77/2లో ఆస్కాని వంశానికి చెందిన దాదాపు 30 మంది వారసులకు నాలుగు ఎకరాల 36 గుంటల స్థలం పట్టా పాస్ బుక్ ల రూపంలో ఉందని, అట్టి స్థలం కబ్జా అవుతున్న నేపథ్యంలో ఏడి స్థాయిలో సర్వే జరిపి పంచనామ చేయించడంతోపాటు కూడా టోంచ్ మ్యాప్ ను గూడ సర్వే అధికారుల ద్వారా పొందిన తర్వాతనే అట్టి స్థలాన్ని స్వాధీనపర్చుకోవడానికి నేడు వెళ్లగా ఒకపక్క పోలీస్ అధికారులు, మరోపక్క గ్రామ సర్పంచ్ ఇతర నాయకులు బలవంతంగా అడ్డుకున్నారని పట్టా దారులైన అస్కాని ఆంజనేయులు మరియు ఆ వంశానికి చెందినవారు ఆరోపించారు. హైకోర్టు ద్వారా ఆర్డర్ పొంది ఇట్టి స్థలాన్ని స్వాధీనం చేసుకునే నేపథ్యంలో కావాలనే ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టిస్తున్నారని ఈ విషయంలో అవసరమైతే మరోసారి కోర్టు మెట్లు ఎక్కుతామని వారు స్పష్టం చేశారు. తమకు సంబంధించిన పట్టా పాస్ పుస్తకాలతో పాటు హైకోర్టు ఆర్డర్ కాపీని, జిల్లా ఏడి సర్వే అధికారులు ఇచ్చిన పంచనామ, టోంచ్ మ్యాప్ లను ఈ సందర్భంగా వారు విడుదల చేశారు. తమకు సంబంధించిన పట్టా ల్యాండ్ ను తాము స్వాధీనం చేసుకోవాడనిపోతే ఈ విధంగా అడ్డుకోవడం ఎంత మాత్రం సమంజసం కాదని వారు పేర్కొన్నారు. బలహీనులపై బలవంతుల దమనకాండను వారు ఈ సందర్భంగా ఖండించారు.

## పాత్రికేయులతో ప్రతిజ్ఞ




**గోపాలపేట సూర్య :** రోడ్డు భద్రత వారోత్సవాలను పురస్కరించుకొని గోపాలపేట మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ దగ్గర జిల్లా ఉన్నత అధికారుల ఆదేశానుసారం ఎస్సై జగన్మోహన్ ఖతీతీఅజవ ఖశ్రీఅజవ కార్యక్రమంలో భాగంగా పాత్రికేయులతో బుధవారం సాయంత్రం ప్రతిజ్ఞ చేయించారు రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా అన్ని శాఖల అధికారులను భాగస్వామ్య ల చేశారని ప్రతి ఒక్క అధికారి హెల్మెట్ ధరించాలని ఎస? తెలిపారు.

## కళ్యాణి లక్ష్మి చెక్కులు అందజేసిన మార్కెట్ చైర్మన్ పల్లెపాగు ప్రశాంత్



**మదనాపురం సూర్య:** మదనాపురం మండల అజ్జకొల్లు గ్రామానికి చెందిన లబ్ధిదారులకు ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు ఈడిగి నాగమ్మ,శివ నారాయణ, కుర్వ రాములు,వాకిటి పరశరములు,కాగితాల సిందూజ, హరిత, బోయ లక్ష్మమ్మ లకు చెక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణ వర్ధన్ రెడ్డి, మండల కోఆర్డినేటర్ మహేష్,మాజీ మార్కెట్ చైర్మన్ వెంకట్ నారాయణ, నరేందర్ రెడ్డి, సాయి బాబా, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుదర్శన్ గౌడ్, ,బ్రహ్మయ  తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ప్రవేశాలకు 25 వరకు గడువు పొడిగింపు

**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలంగాణ ప్రభుత్వం సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో 5,6 తరగతుల్లో ప్రవేశాల కోసం నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్ష దరఖాస్తు  గడువు ఈనెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు తెలకపల్లి  బాలికల గురుకుల పాఠశాల ప్రిన్సిపల్  ఏ.ఆర్.లక్ష్మీ తెలిపారు, అర్హులైన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, జనరల్ విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు, ఈ సందర్భంగా ప్రిన్సిపల్ లక్ష్మీ మాట్లాడుతూ ప్రభుత్వం గురుకులాల్లో అనుభవజ్ఞులైన  ఉపాధ్యాయుల చేత విద్యా బోధన, మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజన వసతి ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు తెలిపారు, అవకాశాన్ని అర్హులైన విద్యార్థులు వినియోగించు కోవాలని ప్రిన్సిపల్ వివరించారు.

## సిరసనగండ్ల లో ఉచిత పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరం

### - పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్



**చారకొండ,సూర్య న్యూస్:** మండల పరిధిలోని శిరసనగండ్ల గ్రామంలో ఉచిత పశువుల గర్భకోశ వ్యాధి చికిత్స  శిబిరాన్ని నాగర్ కర్నూలు జిల్లా పశుసంవర్ధక  శాఖ,పశుగణాభివృద్ధి సంస్థ మహబూబ్ నగర్ సంయుక్త ఆధ్వర్యలో నిర్వహించరు. బుధవారం సిరసనగండ్ల గ్రామంలో పాడి పశువులకు ఉచిత గర్భకోశ వ్యాధి చికిత్స శిబిరాన్ని ఏర్పాటు చేశారు. జరిగింది. ఈ శిబిరాన్ని సర్పంచ్ కామెళ్ళ రామస్వామి, ఉప సర్పంచ్ కళ్ళు సురేందర్ రెడ్డి లు  ప్రారంభించారు. అనంతరం పశు వైద్యులు గర్భకోశ నిర్ధారణ పరీక్షలు గేదెలు,ఆవుల కు నిర్వహించారు. అదేవిధంగా రైతులకు తమ పశువులు రోగాల బారిన పడకుండా ఉచితంగా మినరల్ మిక్సర్, మందులను పంపిణీ చేశామని పశు వైద్యాధికారి తెలిపారు. ఈ సందర్భంగా రైతులతో డాక్టర్ మాట్లాడుతూపాడిపశువులు ఆరోగ్యవంతంగా ఉండి సరైన సమయంలో ఎదకు వస్తే పశు సంపద పెరుగుతుందని చారకొండ పశు వైద్యాధికారి డాక్టర్ శివకుమార్ అన్నారు. రైతులు మీ పాడి పశువులు ఆరోగ్యవంతంగా ఉండి సరి అయిన సమయం లో ఎదకు వస్తే పశుసంపద పెరుగుతుందని సూచించారు. కనుక రైతులు తమ పశువులు ఎదకు రాకపోతే అందుబాటులో ఉన్న గోపాలమిత్ర,సంబంధిత పశు వైద్యులను సంప్రదించాలని అన్నారు. పశువులు ఈనిన తర్వాత 3 నుండి 24 గంటల వరకు మాయ వేయకపోతే తప్పనిసరిగా చికిత్సలు చేయించాలని,రైతులు పశువులకు పోషకాహారం అందిస్తూ అదేవిధంగా సంకరజాతి పశువులకు కొన్ని సందర్భాలలో రైతులు దేశవాళీ(నాటు) దున్నపోతు,కోడెలను దాటిస్తారు కనుక అలాంటి పశువులు,పాలు తక్కువగా ఇస్తాయి పశు సంపద తగ్గుతుంది. కృత్రిమ గర్భధారణ ద్వారా పుట్టిన పశువులు పాలు ఎక్కువగా ఇస్తూ,ఎదక తొందరగా వస్తాయని కనుక రైతు ఇంటిలో పశు సంపద పెరుగుతుందని తెలిపారు.రైతులు పశువులు రోగాల బారిన పడకుండా దగ్గర్లో ఉన్న పశు వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమంలో ఉప్పునుంతల పశు వైద్యాధికారి డాక్టర్ ప్రవీణ్ కుమార్, విఎల్ వోషేక్ మదర్,ఎల్ ఎస్ ఏ వెంకటేశ్వర్లు,ఓఎస్ శివరాం, గోపాలమిత్ర సూపర్వైజర్ మురలీధర్ రెడ్డి,గోపాలమిత్ర గిరిబాబు,గ్రామ విజయ డైరీ సభ్యులు,పాడి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ఉపాధ్యాయులైన వేళ



**కొత్తకోట రూరల్ సూర్య :** కొత్తకోట మండలం మిరాస్ పల్లి గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ మహోత్సవం జరిగింది. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి ప్రతి తరగతి గదిలో తాము విన్న, పాఠ్యాంశాలను తమ మిత్రులకు బోధిస్తూ, నిజమైన అనుభూతిని పొందారు. ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ఉపాధ్యాయులు బోధించిన ప్రతి సబ్జెక్టును పిల్లలు తరగతి వారీగా, అద్భుతంగా బోధించడం జరిగింది. పిల్లలు బోధిస్తున్న తీరును, ప్రదర్శిస్తున్న బోధనోపకరణాలను, విశ్లేషిస్తున్న విధానాన్ని, న్యాయ నిర్ణేతలు సీనియర్ ఉపాధ్యాయులు నీలాదేవి మేడం, రామన్ గౌడ్, విష్ణువర్ధన్ పరిశీలిస్తూ, జడ్జిమెంట్ చేయడం జరిగింది. విద్యార్థులే ఉపాధ్యాయులైన వేళ తరగతి గదిలో బోధించిన ఉత్తమ బోధనకు, విద్యార్థి ఉపాధ్యాయుని ఎంపిక చేసి బహుమతి ప్రధానోత్సవం చేయడం జరిగింది. అదేవిధంగా ఉపాధ్యాయు లైన విద్యార్థులకు ఉత్తమ బోధనా ప్రదర్శనకు బహుమతులు ప్రధానోత్సవం చేయడం జరిగింది. ఈ కార్యక్రమము  పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో, పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు, సత్యనారాయణ  నేతృత్వంలో, ఉపాధ్యాయు లందరూ కూడా ఈ స్వయం పరిపాలన దినోత్సవాన్ని గమనిస్తూ, పరిశీలిస్తూ ,విద్యార్థులైన ఉపాధ్యాయులను ప్రోత్సహిస్తూ, విజయవంతం చేయడం జరిగింది.

## వాహనదారులు నిబంధనలు పాటించాలి : ఎస్సై బి నరేష్



**తెలకపల్లి సూర్యన్యూస్:** వాహనదారులు విధిగా నిబంధనలు పాటించాలని ఎస్సై బి. నరేష్  అవగాహన చేశారు, మండల కేంద్రంలో బుధవారం అరైవ్, అలైవ్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఎస్సై నరేష్ మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ఉపయోగించాలని, కారు డ్రైవర్లు సీటు బెల్టు ధరించాలని, మద్యం సేవించి వాహనాలు, ప్రయాణంలో అతి వేగం ప్రదర్శించరాదని , వివిధ నిబంధనలకు సంబంధించిన అంశాలు వివరించి అవగాహన చేశారు, ర్యాలీలో ఉప తహసిల్దార్ పట్టాభి, ఆర్.ఐ. రామస్వామి, కాంగ్రెస్ నాయకుడు యాదయ్య, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతివాహనదారుడు పాటించాలి : ఎస్సై కురుమూర్తి





**వెల్దండ సూర్య న్యూస్ :** రోడ్డు భద్రత ప్రమాణాలు ప్రతి వాహనదారుడు పాటించాలని స్థానిక ఎస్సై కురుమూర్తి అన్నారు బుధవారం. స్థానిక ఎస్సై ఆధ్వర్యంలో రోడ్డు భద్రత మాస ఉత్సవాల్లో భాగంగా రోడ్డు ప్రమాదాల నివారణకై బుధవారం మండల కేంద్రంలో బైకులపై హెల్మెట్ ధరించి యువకులతో కలిసి బైక్ ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. ప్రతి వాహనదారుడు నిబంధనలను పాటించాలని ఆయన అన్నారు. నిబంధనలు పాటిస్తే సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవచ్చునని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో. సింగిల్ విండో డైరెక్టర్. మట్ట వెంకటయ్య గౌడ్. ఉప సర్పంచ్ శ్రీను. వార్డు సభ్యులు. దేవేందర్. వెంకటేష్. శేఖర్. నాయకులు. శ్రీను. రమేష్. పుల్లయ్య. భరత్ గౌడ్. రామకృష్ణ. ప్రశాంత్. కుమార్. మధు. శ్రీనివాస్ రెడ్డి. చంద్రకాంత్. ప్రవీణ్ రెడ్డి. అరుణ్. పోలీస్ సిబ్బంది యువకులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై, బెల్టు, బ్యాడ్జీలు పంపిణీ



**కోడేరు, సూర్యన్యూస్:** గతనెలలో పాఠశాల సందర్శనలో భాగంగా విద్యార్థుల కోరిక మేరకు టై, బెల్టు, బ్యాడ్జీలను తన సొంత ఖర్చులతో అందజేస్తామని కొండ్రావుపల్లి ఉప సర్పంచ్ ఎల్లాల సత్యమ్మ మాట ఇచ్చారు. దానిలో భాగంగా బుధవారం పాఠశాలలో విద్యార్థులకు ఉప సర్పంచ్ ఎల్లాల సత్యమ్మ, వార్డు సభ్యులు టై, బెల్టు, బ్యాడ్జీలను విద్యార్థులకు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చక్కగా చదువుకొని గ్రామానికి మంచి పేరు తేవాలని, పాఠశాలకు తమ వంతు సహకారం ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ వార్డుసభ్యులు కోటేశ్వరయ్య, బాలపీర్, నీలవేణి ఆంజనేయులు, ఉమావతి అర్జున్, ఆంజనేయులు నాయకులు, మానేమోని పుల్లయ్య, సోమ మల్లయ్య, ఎర్రబాబు, రాముడు, శివకృష్ణ, శంకర్, సాయిరాం, భరత్, తిప్పరాజు చంద్రశేఖర్, కార్తీక్, బన్నీ, అంజి, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

## అయ్యవారిపల్లి గ్రామపంచాయతీ నూతన భవనానికి భూమి పరిశీలన



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతలమండలం అయ్యవారిపల్లి గ్రామంలో గ్రామపంచాయతీ నూతనభవన నిర్మాణానికి సంబంధించిన భూమిని టీపీసీసీ ఉపాధ్యక్షులు, డీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కట్ట అనంత రెడ్డి, గ్రామ సర్పంచ్ జిల్లెల్ల జగత్‌రెడ్డితో కలిసిస్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీకి శాశ్వత భవనం నిర్మాణానికి అవసరమైన ఏర్పాట్లు త్వరలోనే పూర్తి చేసి, ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ చేతుల మీదుగా భూమి పూజ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. గ్రామాభివృద్ధిలో భాగంగా నూతన పంచాయతీ భవనం నిర్మాణం ఎంతో ఉపయోగకరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ డిప్యూటీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల అందజేత



**వెల్దండ సూర్యన్యూస్:** మండలపరిధిలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన దుర్గాపురం చంద్రయ్య. రూ 60 వేలు గంగాపురం లలిత పేరిట మంజూరైన రూ. 24 వేల మంజూరైన సీఎం సహాయనిధి చెక్కులను బుధవారం. గ్రామపంచాయతీ ఆవరణలో స్థానికసర్పంచ్ కేశమల్ల అనూష కృష్ణ లబ్ధిదారులకు అందజేశారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ అనారోగ్యంతో హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రులలో చికిత్స పొంది ఆసుపత్రి బిల్లుల సహాయంతో ముఖ్యమంత్రి సహాయనిధికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సహకారంతోదరఖాస్తు చేసుకోగా చెక్కులు మంజూరయ్యాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్. ప్రసాద్ చారి. వార్డు సభ్యులు. శ్రీధర్ గౌడ్. జక్కుల మల్లేష్. తిరుపతి నాయక్. మాడుగుల నిరంజన్. మమత అనిల్ కుమార్. లలిత మల్లయ్య. గంగపురం రమేష్. దుర్గాపురం యాదయ్య. ఆంజనేయులు శివ ధనుష్. శ్రీను. హరిలాల్. శ్రీను నాయక్. వెంకటేష్. సుధాకర్. గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి

**- డి.ఎస్.పి సాయి రెడ్డి వెంకట్ రెడ్డి**

**- మద్యం తాగి వాహనాలు నడపరాదు**

**- తహసిల్దార్ ఇబ్రహీం**





**కల్వకుర్తి సూర్య న్యూస్ :** వాహనదారులు సీటు బెల్టు, హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం తాగి వాహనాలు నడపరాదని, కల్వకుర్తి డిఎస్పి సాయిరెడ్డి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ ఇబ్రహీం తెలిపారు. జాతీయ భద్రత వారోత్సవాల సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని పాలమూరు చౌరస్తా నుండి హైదరాబాద్ చౌరస్తా వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెల్మెట్ లేకుంటా వాహనాలు నడిపి ఎంతోమంది రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని, వారి కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు, వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరిగా ధరించాలని, రోడ్డు నిబంధనలో పాటించాలని సూచించారు, అదేవిధంగా మద్యం తాగి వాహనాలు నడపరాదని, సురక్షితంగా గమ్యానికి చేరాలని వారు పేర్కొన్నారు, రోడ్డు భద్రత నిబంధనల పై ప్రజలకు అవగాహన కల్పించారు, యువత మత్తుకు బానిస కావద్దని, జీవితాలు నాశనం చేసుకోవద్దని ఒక లక్ష్యంతో ఎదగాలని యువతకు సూచించారు, దేశ భవిష్యత్తు యువత చేతుల్లోనే ఉందని చెడు మార్గం దూరంగా పెట్టి మంచి మార్గంలో నడవాలని వారు పలు సూచన చేశారు, ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ అశోక్ కుమార్, ఎస్సైలు మాధవరెడ్డి, రాజశేఖర్, పోలీస్ సిబ్బంది, ప్రజలు తదితరులు ఉన్నారు.

# నాగర్‌కర్నూల్ జిల్లాకే ఇంటర్ వాల్యుయేషన్ క్యాంపు కేటాయించాలి

**- మంత్రికి అధ్యాపకుల వినతి**



**పెద్దకొత్తపల్లి / కొల్లాపూర్ సూర్య న్యూస్ :** రాబోయే ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల పేపర్ వాల్యుయేషన్ క్యాంపును నాగర్‌కర్నూల్ జిల్లాకు కేటాయించాలని కోరుతూ జిల్లా అధ్యాపకులు తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ఒ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావుకి వినతి పత్రం అందజేశారు. ఈ వినతిపత్రాన్ని ప్రైవేట్ కళాశాలల యజమాన్య సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు సురగాని శ్రీనివాస్ గౌడ్, ప్రభుత్వ లెక్చరర్ల సంఘం నాగర్‌కర్నూల్ జిల్లా జనరల్ సెక్రటరీ రవికుమార్‌లు జిల్లా అధ్యాపకుల ఆధ్వర్యంలో సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రస్తుతం ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ క్యాంపును మహబూబ్‌నగర్‌లో ఏర్పాటు చేయడం వల్ల నాగర్‌కర్నూల్ జిల్లాతో పాటు పరిసర ప్రాంతాల నుంచి వెళ్లే లెక్చరర్లు సుదూర ప్రయాణాలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రయాణ ఖర్చులు, సమయ నష్టం, శారీరక అలసట కారణంగా వాల్యుయేషన్ ప్రక్రియపై ప్రభావం పడుతున్నట్లు పేర్కొన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో విస్తీర్ణం, జనాభా పరంగా నాగర్‌కర్నూల్ జిల్లా పెద్దదైనందున జిల్లా కేంద్రంలోనే వాల్యుయేషన్ క్యాంపును ఏర్పాటుచేస్తే అధ్యాపకులందరికీ రాకపోకలు సులభమవుతాయని, ప్రశాంత వాతావరణంలో పేపర్లుదిద్దేందుకు అనుకూలంగా ఉంటుందని వివరించారు. అలాగే వాల్యుయేషన్ ప్రక్రియ మరింత వేగంగా, సమర్థవంతంగా పూర్తయ్యే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోనే ఇంటర్మీడియట్ పేపర్ వాల్యుయేషన్ క్యాంపును ఏర్పాటు చేయాలని, ఇందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని ఇంటర్ అధికారులను ఆదేశించాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దశరథం, శ్రీనివాసరావు, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరంగాపూర్ జూనియర్ కళాశాలలో ఘనంగా రోడ్డు భద్రత వారోత్సవం

**- మద్యంసేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తప్పవు : ఎస్సై హిమబిందు హెచ్చరిక**






**శ్రీరంగాపూర్, సూర్యన్యూస్:** రోడ్డు భద్రత వారోత్సవ ప్రతి ఒక్కరి బాధ్యతగా సహకరించాలని యువతకు ఎస? హెచ్చరించారు. శ్రీరంగాపూర్ మండల పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎస్సై హిమబిందు ఆధ్వర్యంలో రోడ్డు భద్రత వారోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ నేటి యువత చదువుపై దృష్టి పెట్టకుండా ద్విచక్ర వాహనాలపై, వేగం మీద ఎక్కువగా ఆసక్తి చూపడం ఆందోళన కలిగిస్తోందని పేర్కొన్నారు. యువత మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల అనేక కుటుంబాలు రోడ్డు పాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మైనర్లకు వాహనాలు ఇచ్చిన తల్లిదండ్రులపై కూడా చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాల్సిందేనని, చిన్ననిర్లక్ష్యం కూడా ప్రాణాంతకంగా మారుతుందని తెలిపారు. గత రెండు సంవత్సరాల్లో శ్రీరంగాపూర్ మండలంలో 19 రోడ్డు ప్రమాదాలు చోటు చేసుకున్నాయని, ముఖ్యంగా రోడ్డు మలుపుల వద్ద నిర్లక్ష్యం, ఓవర్?టేకింగ్ ప్రయత్నాలు, క్రాస్ రోడ్ల వద్ద ఇండికేటర్లు వాడకపోవడం వల్ల ప్రాణనష్టం జరుగుతోందని వివరించారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు నిరపరాధుల ప్రాణాలకు ముప్పుగా మారుతున్నారని, అలాంటి వారిపై ఎలాంటి సడలింపులు ఉండవని స్పష్టం చేశారు. విద్యార్థులు చెడు అలవాట్లకు దూరంగా ఉండి చదువుపై దృష్టి పెట్టాలని, ఉన్నతమైన ప్రభుత్వ ఉద్యోగాలు సాధించి తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. రోడ్డు భద్రత నిబంధనలు పాటిస్తేనే ప్రాణ రక్షణ సాధ్యమని చెప్పారు. కార్యక్రమం అనంతరం స్కూల్ విద్యార్థులు, ఉపాధ్యాయులతో రోడ్డు భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై హిమబిందుతో పాటు పోలీస్ సిబ్బంది, ఎంఈఓ హనుమంతు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలి



**పెబ్బేరు సూర్య న్యూస్ :** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, డిసిసి అధ్యక్షుడు శివ సేనారెడ్డి ఆదేశాల మేరకు బుధవారం మహాత్మాగాంధీ పేరుతో ఉన్న చట్టాన్ని వికసిత్? భారత్? జీరామ్?జీ పథకంగా అమలు చేయడం సరికాదని పెబ్బేరు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు ధర్నా చేశారు. కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ గ్రామీణ పేదలకు తీవ్రనష్టం కలిగించే జీరామ్‌జీ చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ప్రతి కుటుంబానికి 200 రోజులు పనిదినాలు కల్పించి కేంద్ర బడ్జెట్‌లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించి పేదలను ఆదుకోవాలని కోరారు. కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయం మానుకోవాలని దేశానికి స్వాతంత్రం సిద్ధింప చేసిన మహానత వ్యక్తి మాత్మ గాంధీ అని వారి పేరు ముమ్మాటికి కొనసాగించాలని లేకపోతే ఉద్యమం మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యువజన నాయకులు రంజిత్ కుమార్, మాజీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, మండల సీనియర్ నాయకులు సురేందర్ గౌడ్, యుగేందర్ రెడ్డి, బురమోని రాములు యాదవ్, మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్, మండల యూత్ అధ్యక్షులు రాజేష్, వీరస్వామి నాయుడు, ఎస్సీ సెల్ మండల నాయకులు వెంకటేష్, వినయ్, సత్య నారాయణ రెడ్డి, భగవంతు, బాలగౌడ్, మల్లేష్ యాదవ్, నిరంజన్ రెడ్డి, రాఘవేంద్ర, భానుప్రకాష్ రెడ్డి,రాజగౌడ్,రంగం నరసింహ, బాలరాజు, ఉత్తమ్, సత్యనారాయణ రెడ్డి,రణధీర్ రెడ్డి,దాసరి రాముడు, నరేష్ రెడ్డి, శివసాయి, తాటికొండ, భాను, కృష్ణ, వినోద్, బాలరాజు, వెంకట్రాములు యాదవ్, రాముడు తదితరులు పాల్గొన్నారు.

## గ్రూప్‌త్రీలో మెరిసిన ముత్యం



**మాగనూర్ సూర్యన్యూస్:** మండలంలోని అడవి సత్యారంలోపారేవుల ప్రశాంత్ కుమార్ రెడ్డి ఇటీవల విడుదలైన గ్రూప్ త్రీ పోటీ పరీక్షలు అత్యుత్తమ ప్రతిభ చాటి ఉద్యోగం సంపాదించడం శుభపరిణామని మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు. అనంతరం గ్రూప్‌త్రీలో సీనియర్ అకౌంటెంట్‌గా జోగులాంబ గద్వాల జిల్లాలో నియమించిన సందర్భంగా బుధవారం మంత్రి నివాసంలో ప్రశాంత్ కుమార్ రెడ్డిని మంత్రి శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్య రైతు కుటుంబంలో పుట్టితెలంగాణ ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన గ్రూప్‌త్రీలో ఉద్యోగం సంపాదించడం మన మండలానికి గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో మక్తల్ సీఐ రామ్ లాల్, ఎస భాగ్య లక్ష్మారెడ్డి, మాగనూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఆనంద్ గౌడ్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు శివరాం రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరణ



**మిడ్జిల్ సూర్య న్యూస్:** సూర్య దినపత్రిక నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎస్సై శివ నాగేశ్వర్ నాయుడు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పత్రికల పాత్ర చాలా ముఖ్యమైనదని ప్రజా సమస్యలను వెలికితీసి ప్రభుత్వానికి, అధికారులకు మధ్య వారధిగా నిలువాలన్నారు. నిజాలను నిర్భయంగా రాసే సూర్యా దినపత్రిక మరింత ముందుకు సాగి సమాజ శ్రేయస్సు కొరకు ముందుండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బాబా, సూర్య రిపోర్టర్ విజయ్, కానిస్టేబుల్ నరేందర్, అంజి పాల్గొన్నారు.

## దేవదారికుంట తాండ గ్రామపంచాయతీ నర్సరీ, అవెన్యూ ప్లాంటేషన్ పరిశీలించిన డిఆర్‌డిఓ



**ఉప్పునుంతల సూర్య న్యూస్ :** ఉప్పునుంతల మండలం దేవదారికుంట తాండ గ్రామపంచాయతీ పరిధిలో జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి పి. చిన్న ఓబులేసు గ్రామ నర్సరీతో పాటు అవెన్యూ ప్లాంటేషన్?ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నర్సరీలో మొక్కల పెంపకం, సంరక్షణ విధానాలు, అవెన్యూ ప్లాంటేషన్ నిర్వహణపై అధికారులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. మొక్కల జీవశక్తి పెంచేలా నీటిపారుదల, ఎరువుల వినియోగం, రక్షణ చర్యలు పటిష్టంగా అమలు చేయాలని ఆదేశించారు. గ్రామంలో పచ్చదనం పెంపొందించడంలో నర్సరీల పాత్ర కీలకమని డిఆర్‌డిఓ పేర్కొన్నారు. ఈ తనిఖీ కార్యక్రమంలో మండల ఏపీఓ పర్వతాలు, టీఏ సింగోటం, పంచాయతీ కార్యదర్శి చందర్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు రతన్ సింగ్ పాల్గొన్నారు.

## హెల్మెట్ తప్పనిసరి ధరించాలి

- రోడ్డు భద్రతానియమాలను పాటించాలి
- పెబ్బేరు ఎస్ఐ యుగంధర్ రెడ్డి



**పెబ్బేరు సూర్యన్యూస్:** ప్రతి ఒక్కరు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని హెల్మెట్ ధరించి వాహనం నడపాలని లేదంటే మూల్యం చెల్లించుకోవల్సి వస్తుందని పెబ్బేరు ఎస? యుగంధర్ రెడ్డి హెచ్చరించారు. రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా హెల్మెట్ వినియోగం, సీట్ బెల్ట్ పై 10 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు బుధవారం పెబ్బేరు పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో తెలిపారు. జర్నలిస్టులకు, టూవీలర్లకు సైతం రోడ్డు భద్రతా మాసోత్సవాలు, ట్రాఫిక్‌రూల్స్‌పై అవగాహన కల్పించారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పెబ్బేరుకు వచ్చేవారు కాని,ఇక్కడి నుంచి హైవేల మీదుగా వేరే ప్రాంతాలకు వెళ్లే టూవీలర్స్ వారు తప్పనిసరి హెల్మెట్ పెట్టుకోవాలని, అదేవిధంగా కార్లలో ప్రయాణించే డ్రైవర్లు సీట్ బెల్టు పెట్టుకోవాల్సిందేనని సూచించారు. అప్పుడే ప్రమాదాలను నివారించడానికి వీలుంటుందని చెప్పారు. మైనర్లకు వాహనాలు ఇస్తే మాత్రం తల్లదండ్రులకు శిక్ష తప్పదని, ఎలక్ట్రిక్ వెహికిల్స్ స్పీడ్ తక్కువగా వెళ్లాలని,డ్రైవింగ్ లైసెన్స్ తప్పని సరి అని చెప్పారు. రూల్స్ మీరితే ఫైన్లు, కేసులు వేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో 2వ ఎస దివ్యా రెడ్డి,ఏఎస్సై శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాసులు, హెడ్ కానిస్టేబుల్ నరసింహా, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల విద్యతో బంగారు భవిష్యత్ : ప్రిన్సిపాల్ అకుల్

- ప్రభుత్వ పాఠశాలలకు వెళ్లి అవగాహన కల్పిస్తున్న ప్రిన్సిపాల్ అకుల్, టీచర్లు



**పెద్దకొత్తపల్లి. సూర్యన్యూస్:** పేద విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలల్లో ప్రవేశాల కోసం అర్హులైన విద్యార్థులు తప్పకుండా దరఖాస్తు చేసుకోవాలని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల అండ్ కళాశాల ప్రిన్సిపాల్ అకుల్ పిలుపునిచ్చారు. ప్రవేశాలకు ప్రభుత్వం ఈ నెల 25వ తేదీ వరకు గడువు పొడిగించిన నేపథ్యంలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన స్పష్టం చేశారు. ఈ మేరకు బుధవారం వెన్నచర్ల, దేవుని తిరుమలాపూర్, పెద్దకొత్తపల్లి ప్రాథమిక పాఠశాలలను సందర్శించిన ప్రిన్సిపాల్ అకుల్ విద్యార్థులు, తల్లిదండ్రులకు గురుకుల ప్రవేశాలపై అవగాహన కల్పించారు. దరఖాస్తు చేసుకునే విధానాన్ని వివరించి, కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గురుకుల పాఠశాలల్లో ఉచిత వసతి, భోజనం, నాణ్యమైన బోధనతో పాటు పోటీ పరీక్షలకు సైతం ప్రత్యేక శిక్షణ అందిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సాంఘిక సంక్షేమ గురుకుల ప్రవేశ పరీక్షకు తప్పనిసరిగా దరఖాస్తు చేయించాలని విజ్ఞప్తి చేశారు.

## భారత్ విద్యా ఉద్యమం ఆధ్వర్యంలో గురుకుల ప్రవేశానికి ఉచిత శిక్షణ

**ఉప్పునుంతల సూర్యన్యూస్:** 2026--27 విద్యా సంవత్సరానికి గాను తెలంగాణ గురుకుల పాఠశాలల్లో 5వ తరగతి ప్రవేశానికి ఫిబ్రవరి 22న నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షను దృష్టిలో ఉంచుకొని, భారత్ విద్యా ఉద్యమం (ఎడ్యుకేట్ ఇండియా మూమెంట్) ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత శిక్షణ అందిస్తున్నట్లు ఆ సంస్థ వ్యవస్థాపకులు టీచర్ గాజుల వెంకటేష్, సహ వ్యవస్థాపకులు కలుముల భౌతిక తెలిపారు. విద్యార్థులు ,వెంకట్ బిటీఏ (మొబైల్ యాప్ )ద్వారా నెల రోజుల పాటు ఉచిత గురుకుల శిక్షణ కోర్సును పొందవచ్చని వారు పేర్కొన్నారు. గూగుల్ ప్లే స్టోర్ నుంచి యాప్?ను డౌన్లోడ్ చేసుకొని, రిజిస్ట్రేషన్ చేసి లాగిన్ అవ్వడం ద్వారా ఈ ఉచిత కోర్సును వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావంతులు సమర్థంగా వినియోగించుకొని ఎక్కువ మంది విద్యార్థులు గురుకుల ప్రవేశ పరీక్షలో విజయం సాధించేలా ప్రోత్సహించాలని వారు కోరారు. పూర్తి వివరాల కోసం 9052492491 మొబైల్ నంబర్?ను సంప్రదించాలని సూచించారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నిర్వీర్యం చేసేలా కేంద్ర ప్రభుత్వం కుట్ర

▶▶ మహాత్మాగాంధీ జాతీయ ఉపాధిహామి పథకం పేరు మార్పు నిర్ణయాన్ని కేంద్రం ఉపసంహరించుకోవాలి

▶▶ చరికొండలో డిసిసి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం ▶▶ పాల్గొన్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జనవరి 21): గ్రామీణ కూలీలకు ఉపాధి కల్పించి వలసలు నివారించాలన్న సంకల్పంతో గతంలో ప్రధాని డాక్టర్ మన్మోహన్‌సింగ్ నేతృత్వంలోని యూపిఏ ప్రభుత్వం జాతీయ ఉపాధిహామి చట్టాన్ని అమలుచేయగా అట్టి చట్టాన్ని నిర్వీర్యం చేసేలా ప్రస్తుతం కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కుట్ర సాగిస్తున్నట్లు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్‌కమిటి అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆరోపించారు. మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టాన్ని తూట్లు పొడుస్తూ కేంద్రంలోని మోదీ సర్కార్ నూతనంగా తీసుకువచ్చిన వీబీజీ రామ్ జీ చట్టాన్ని తక్షణమే రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఉపాధిహామి చట్టం పేరు మార్పుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వ బిల్లును వ్యతిరేకిస్తూ తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, టిపిసిసి అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్, ఏఐసిసి జనరల్ సెక్రెటరిల పిలుపుమేరకు బుధవారం కడ్తాల్ మండలం చరికొండలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు చల్లా నర్సింహ్మారెడ్డి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు , ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈసందర్భంగా ప్రజలనుద్దేశించి చల్లా నర్సింహ్మారెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ చట్టం స్థానంలో మోడీ సర్కారు కొత్తగా తీసుకువచ్చిన వీబీజీ – రాంజీ 2025 వికసిత్ భారత్ గ్యారంటీ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ గ్రామీణ బిల్లును కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు తెలిపారు. ఉపాధిహామి చట్టాన్ని నిర్వీర్యం చేయజూస్తున్న కేంద్ర ప్రభుత్వ నిర్ణయానికి వ్యతిరేకంగా ఆలిండియా కాంగ్రెస్ కమిటి ఆధ్వర్యంలో దేశవ్యాప్త ఆందోళనకు పిలుపునిచ్చినట్లు తెలిపారు. కేంద్రంలోని బిజెపి సర్కార్ దేశ స్వాతంత్రోద్యమ కాలపు జాతి నేతల పేర్లను నిస్సిగ్గుగా తొలగించేందుకు వెనకాడటం లేదంటూ మండిపడ్డారు. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి దాని స్థానంలో కొత్త చట్టం తీసుకురావటం దుర్మార్గమన్నారు. ఆర్ఎస్ఎస్ భావజాలంతో బిజెపి ప్రభుత్వం మహాత్మునిపై విద్వేషం వెలగక్కుతుందన్నారు. మతోన్మాదం ప్రతిబింబించేలా కొత్త చట్టాలకు పేర్లు పెడుతుందన్నారు. ఇది భారత దేశ లౌకిక రాజ్యాంగానికి పూర్తి విరుద్ధమన్నారు. ఓవైపు మహాత్మా గాంధీ పేరు తొలగింపు మరోవైపు రాష్ట్రాలపై అదనపు భారం పడుతున్నా ప్రతిపక్షంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీ నోరు మెదపకపోవడం చూస్తుంటే కేంద్ర నిర్ణయాన్ని వ్యతిరేకించలేక చతికిలపడిపోయిందా అన్నట్లుగా వుందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి కూలీల ఆగ్రహానికి గురికాకముందే నూతన చట్టాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలోని వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

## ఉద్యమకారుల హామీలను నెరవేర్చాలని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డికి వినతిపత్రం అందజేత



తుర్కయంజాల్, మేజర్ న్యూస్,( జనవరి 21 ) :గత ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చేలా చూడాలని, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ఉద్యమకారుల సమస్యలపై చర్చించి ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చేలా తనవంతు సహకారం అందజేయాలని బుధవారం ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు కొంతం యాదిరెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు వేం నరేందర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడు జెనిగే విష్ణువర్ధన్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కారింగుల నరేందర్ గౌడ్, ఇబ్రహీంపట్నం కన్వీనర్ నక్క జంగయ్య గౌడ్, పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ అధ్యక్షుడు జోర్కరామ్ ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ సభను విజయవంతం చేయాలి

**విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సెక్రటరీ కళ్లెం రాజేందర్ రెడ్డి**



కందుకూరు, మేజర్ న్యూస్ (జనవరి 21): బంగ్లాదేశ్, రోహింగ్యాలైనా చొరబాటుదారులను తిప్పి పంపాలని చేపట్టిన జాగో భాగ్యనగర్ చలో బాలాపూర్ ధర్మరక్షణ సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ భాగ్యనగర్ సెక్రటరీ కళ్లెం రాజేందర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా మాజీ బీజేపీ అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ ఎల్మటి దేవేందర్ రెడ్డిలు పిలుపునిచ్చారు. బుధవారం మండల కేంద్రంలోని టంకరి రాంరెడ్డి ఫంక్షన్ హాల్ లో బిజెపి మండల అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ... రేపటి మన పిల్లల భవిష్యత్తు కోసం నేడే మేల్కొందాం హిందువులారా కదలిరండి అని అన్నారు. మన ఆర్థిక కులవృత్తులపై దాడి, దేశభద్రతకు ముప్పు జరుగుతుందని జిహాదీ మరియు డ్రగ్స్ మాఫియా, లవ్ జిహాద్, ఆర్థిక జిహాద్, ల్యాండ్ జిహాద్, సంస్కృతి ధర్మంపై దాడి జరుగుతుందని సూచించారు. దీనికోసం హిందూ బంధువులు 24 శనివారం బాలాపూర్ గణేష్ చౌక్ దగ్గర నిర్వహించే సభకు తరలిరావాలని తెలిపారు. కార్య క్రమం లో సీనియర్ నాయకులు పల్లె కృష్ణ గౌడ్, తెరేటి లక్ష్మణ్, సాద మల్లారెడ్డి, జిట్ట రాజేందర్ రెడ్డి, గౌర ప్రభాకర్, చిలుకల రఘునందన్, నల్లబోలు నరసింహారెడ్డి, బొక్క సత్యనారాయణ రెడ్డి, దార కుమార్, కళ్లెం సుధాకర్ రెడ్డి, సామల దయాకర్ రెడ్డి, సోమరాజు వెంకటేష్, పార్టీ నాయకులు, కార్యకర్తలు, సర్పంచులు ఉప సర్పంచ్ లు, వార్డ్ మెంబర్లు పాల్గొన్నారు.

## మాడ్గుల విద్యుత్‌శాఖ ఏఇగా బాధ్యతలు చేపట్టిన ఆలంపల్లి రమేష్

★నూతన ఏఈ రమేష్‌ను సత్కరించి స్వాగతం పలికిన విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది





మాడ్గుల, మేజర్‌న్యూస్ (జనవరి 21): మాడ్గుల మండల విద్యుత్‌శాఖ ఏఇగా పనిచేసిన శ్రీనివాసరావు గతకొన్ని రోజుల కిందట బదిలీపై వెళ్ళడంతో ఆయన స్థానంలో షాద్‌నగర్ విద్యుత్‌శాఖ సబ్ ఇంజనీర్‌గా పనిచేసిన ఆలంపల్లి రమేష్ పదన్నతిపై మాడ్గుల ట్రాన్స్‌కో ఏఈగా వచ్చారు. ఈ మేరకు బుధవారం బాధ్యతలు చేపట్టిన నూతన ఏఈ రమేష్‌ను విద్యుత్‌శాఖ ఉద్యోగులు, సిబ్బంది పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. ఈసందర్భంగా నూతన ఏఈ ఆలంపల్లి రమేష్ మాట్లాడుతూ మండలంలో విద్యుత్ సమస్యల పరిష్కారం, వినియోగదారులకు నాణ్యమైన సేవలందించేందుకు శాయశక్తులా కృషిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల లైన్‌మెన్‌లు, సిబ్బంది పందుల సోమయ్యగౌడ్, మైనోద్దీన్, దస్రు, మేరావత్ రవినాయక్, బుర్రి కరుణాకర్, సురేష్, రవీందర్, రవీందర్‌రెడ్డి, శ్రీను, రసూల్, నరేష్, లైన్ ఇన్‌స్పెక్టర్ నాగేశ్వర్‌రావు, కాంట్రాక్టర్ మోర సోమేష్ , సాయి తదితరులు పాల్గొన్నారు.

# మద్యం తాగి వాహనాలు నడపొద్దు



చేవెళ్ల, మేజర్‌న్యూస్(జనవరి 21) ః మద్యం తాగి వాహనాలు నడపరాదని చేవెళ్ల సివిల్ జడ్జి ఉపాధ్యాయ విజయ్ కుమార్, సీఐ భూపాల్‌శ్రీధర్, తహసీల్దార్ కృష్ణయ్య అన్నారు. రోడ్డు భద్రత వారోత్సవాల్లో భాగంగా బుధవారం చేవెళ్ల కోర్టు, తహసీల్దార్, ప్రభుత్వ ఆసుపత్రి కార్యాలయాల్లో వాహనదారులకు అవగాహన కల్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... మద్యం సేవించి వాహనాలు నడపరాదని సూచించారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, మానవ తప్పిదాల వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతాయన్నారు. కార్లు నడిపేటప్పుడు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని, ద్విచక్ర వాహనాలు నడిపేటప్పుడు హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్ తప్పక ఉండాలని సూచించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ అత్యంత ప్రమాదకరమని సూచించారు. అనంతరం హెల్మెట్ ధరించి వాహనాలు నడిపిన వాహనదారులకు పువ్వులు, పెన్నులు ఇచ్చి అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శిరీష, కోర్టు, పోలీస్, ఆసుపత్రి సిబ్బంది తదితరులు ఉన్నారు.



## ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ బిల్డింగ్ నిర్మాణం కొరకు భూమి పూజ



షాబాద్ మేజర్ న్యూస్ (జనవరి 21)షాబాద్ మండల పరిధిలోని పెద్దవేడు గ్రామంలో షాబాద్ మండల తహసిల్దార్ ఎండి అన్వర్ ఆధ్వర్యంలో అమెజాన్ సహకారంతో ప్రాథమిక పాఠశాల, అంగన్వాడి బిల్డింగ్ కొరకు భూమి పూజ కార్యక్రమం చేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ మాట్లాడుతూ... గ్రామాలలో ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి అమెజాన్ వారు సహకారం అందిస్తున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఇలాగే ముమ్ముందు కూడ గ్రామాల అభివృద్ధిలో అమెజాన్ వారు సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అమెజాన్ ప్రతినిధి తాతాజీ, గ్రామ సర్పంచ్ రాజ సులోచన, వార్డు సభ్యులు, దేవేందర్ రెడ్డి, గ్రామ ప్రజలు, పాల్గొన్నారు.

## షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్

**-ఈనెల 22 నుండి ప్రారంభం -గ్రామస్థాయి క్రీడాకారులకు సువర్ణ అవకాశం**

షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ క్రీడా ప్రాధికారిక సంస్థ ఆధ్వర్యంలో రెండవ సీఎం కప్ టోర్నమెంట్‌ను ఈ నెల 22వ తేదీన నిర్వహిస్తున్నట్లు గ్రామ సర్పంచ్ జి.అశోక్,ఉప సర్పంచ్ రాహుల్,పంచాయతీ సెక్రటరీ రాధాకృష్ణ తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో గ్రామంలోని క్రీడాకారులు పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు.పోటీల్లో అథ్లెటిక్స్, కబడ్డీ, వాలీబాల్, ఖోఖో, యోగ వంటి క్రీడా విభాగాలు ఉంటాయని వెల్లడించారు. గ్రామస్థాయి పోటీల ద్వారా ప్రతిభావంతులను ఎంపిక చేసి, ఈ నెల 28వ తేదీన జరిగే మండల స్థాయి సీఎం కప్ పోటీలకు పంపించనున్నట్లు తెలిపారు. పాల్గొనే క్రీడాకారులు 22వ తేదీన ఉదయం 10 గంటలకు షాబాద్ బాలుర ఉన్నత పాఠశాలలో హాజరు కావాలని సూచించారు. మరిన్ని వివరాల కోసం 8978521281 నంబర్‌ను సంప్రదించాలని నిర్వాహకులు తెలిపారు.

## తోటి ఉపాధ్యాయుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**- షాబాద్ మండల పిఆర్ టియు టియస్ ఆర్థిక సహాయం**



షాబాద్, మేజర్ న్యూస్ (జనవరి 21) షాబాద్ మండల పరిధిలోని తాళ్లపల్లి ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న పిడి బిక్షపతి మరణించిన విషయం తెలిసి పిఆర్ టియు టియస్ మండల శాఖ పిలుపుమేరకు మండల విద్యాధికారి లక్ష్మణ్ నాయక్ ఆధ్వర్యంలో మండల ఉపాధ్యాయులు 75000 వేలు, తాళ్లపల్లి పాఠశాల ఉపాధ్యాయులు 30000 వేలు ఆర్థిక సహాయం వారి కుటుంబానికి అందించారు. ఈ సందర్బంగా మండల విద్యాధి కారి లక్ష్మణ్ నాయక్ మాట్లాడుతూ... పిఆర్ టి యు టియస్ ఉపాధ్యాయులకు ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు. మృతి చెందిన బిక్షపతి కుటుంబానికి హార్థిక భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఆర్ టియు టియస్ మండల అధ్యక్షులు డేవిడ్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు అంజయ్య, ప్రధాన కార్యదర్శి కృష్ణ, రాష్ట్ర బాధ్యులు ఎల్. నరసింహులు, కే. సుశీల, మండల ఉపాధ్యాయులు నాగిరెడ్డి, అంజయ్య, సంగమేశ్వర్ రెడ్డి, ఖాజా పాషా తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతోమార్కండేయ ఆలయంలో ప్రత్యేక పూజలు



ఆమనగల్లు మేజర్ న్యూస్ (జనవరి 21)పట్టణ కేంద్రంలోని మార్కండేయ ఆలయంలో బుధవారం మార్కండేయ జయంతిని పురస్కరించుకొని మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ గుర్రం కేశవులు పద్మశాలి సంఘం నాయకులతో కలిసి ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు, నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కండేయుని జీవితం ప్రతిఒక్కరికి ఆదర్శనీయమని ఆయన చూపిన దారిలో ప్రతి ఒక్కరు పయనించాలని ఆయన పేర్కొన్నారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షులు బాలకృష్ణ, చేనేత సహకార సంఘం జిల్లా అధ్యక్షులు గాజుల శ్రీనివాస్, చేనేత సంఘం నాయకులు మామిడి శెట్టి గోపాల్, గుద్దేటి మహేష్, మన్న ఆనంద్ కుమార్, ఏలే నిరంజన్, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ ఆరోగ్యం పై హెల్త్ సిబ్బంది ప్రత్యేక దృష్టి సారించాలి. హెచ్ఈఓ బంగారయ్య



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్:** మండల పరిధిలోని వెన్నచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని హెల్త్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ బంగారయ్య బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేసి ప్రజారోగ్య సేవలపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్రంలో నిర్వహిస్తున్న సేవలు, రికార్డుల నిర్వహణను సవివరంగా పరిశీలించి, లోపాలు లేకుండా పని చేయాలని సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఆరోగ్య సేవలు ప్రజల జీవితాలతో ముడిపడి ఉన్నాయని, ప్రతి సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించి బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ముఖ్యంగా ఆశా కార్యకర్తలు గ్రామస్థాయిలో కీలక పాత్ర పోషిస్తున్నారని, తల్లీబిడ్డల ఆరోగ్యం కోసం మరింత చురుకుగా పనిచేయాలని హితవు పలికారు. చిన్నారులకు క్రమం తప్పకుండా టీకాలు వేయడం ద్వారా అనారోగ్యాల నుంచి రక్షణ లభిస్తుందని, టీకాల ప్రాముఖ్యతను తల్లులకు స్పష్టంగా వివరించాలని సూచించారు. అలాగే గర్భిణీ స్త్రీలు పౌష్టికాహారం తీసుకుంటే శిశువు ఆరోగ్యంగా ఎదుగుతాడని, పౌష్టికాహార లోపం అనేక రుగ్మతలకు కారణమవుతుందని తెలిపారు. ప్రతి కుటుంబం పౌష్టికాహారాన్ని అలవాటు చేసుకుని క్షయవ్యాధి నిర్మూలనకు సహకరించాలని పిలుపునిచ్చారు. ఈ తనిఖీతో వెన్నచర్ల పీహెచ్?సీలో ప్రజారోగ్య సేవలు మరింత బలోపేతం అవుతాయని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు ఈశ్వరమ్మ, బాల్ లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దశదిన కర్మలో పాల్గొన్న మంత్రి జూపల్లి కృష్ణారావు

### - మాజీ ఎంపీపీ వెంకటేశ్వరరావు కుటుంబానికి మంత్రి జూపల్లి పరామర్శ.



**పెద్దకొత్తపల్లి. సూర్య న్యూస్ :** మండలంలోని చంద్రకల్ గ్రామంలో జరిగిన మాజీ ఎంపీపీ వెంకటేశ్వర రావు మాతృమూర్తి భాగ్యమ్మ దశదిన కర్మ కార్యక్రమం భావోద్వేగ వాతావరణంలో జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్ ఉ పర్యాటక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొని భాగ్యమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మేకల చంద్రయ్య యాదవ్, పసుపుల నరసింహ, మారేడుమాన్ దిన్నె గ్రామ మాజీ ఉపసర్పంచ్ శ్రీధర్ రావు, చెన్నపురావుపల్లి గ్రామ సర్పంచ్ వెంకటస్వామి, నాగరాజు, రాసుల్ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు భాగ్యమ్మ కు నివాళులు అర్పించారు. గ్రామంలో జరిగిన ఈ దశదిన కర్మ కార్యక్రమం ఆత్మీయతతో శ్రద్ధాభక్తులతో కొనసాగింది.

## రైతు ఫార్మర్ రిజిస్ట్రీ చేయించుకోవాలి చేయించుకోవాలి : ఏవో నర్మద



**తెలకపల్లి సూర్య న్యూస్ :** తెలకపల్లిమండలం వ్యాప్తంగా ప్రతి రైతు ఫార్మర్ రిజిస్ట్రీ తప్పనిసరిగా చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. నర్మద తెలిపారు, పట్టాదారు పొందవలసిన ఐడి నెంబర్ ఫార్మర్ రిజిస్టర్ ద్వారా జనరేట్ అవుతుందన్నారు, ప్రభుత్వ పథకాలు రైతుకు అందాలంటే ఫార్మర్ రిజిస్ట్రీ కచ్చితంగా చేయించుకోవాలని తెలిపారు, వెంటనే గ్రామాల రైతులు సంబంధిత వ్యవసాయ విస్తరణ అధికారిని సంప్రదించాలని లేదా మీసేవ కేంద్రాల్లో సంప్రదించి ఫార్మర్ రిజిస్ట్ చేయాలని ఏవో కోరారు.

## మద్యం తాగి వానలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష. ఎస్సై మాధవరెడ్డి.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** మద్యం తాగి వాహనాలు నడిపిన ముగ్గురికి జైలు శిక్ష విధించడం జరిగిందని కల్వకుర్తి ఎస? మాధవరెడ్డి తెలిపారు. బుధవారం ఎస? తెలిపిన వివరాలు కల్వకుర్తి మండల పరిధిలోని గుండూ రు గ్రామానికి చెందిన నకిన మోని గణేష్ కు ఒకరోజు జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా, అదేవిధంగా పంజుగుల గ్రామానికి చెందిన జక్కుల ఆంజనేయులు కు రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయల జరిమానా, వనపర్తి జిల్లా రేవల్లి మండలం రాయిపాకుల గ్రామానికి చెందిన గన్నోజు వినోద్ కుమార్ కు రెండు రోజుల జైలు శిక్ష, వంద రూపాయలు జరిమానా, అదేవిధంగా మరో ముగ్గురికి 1600 జరిమానా కల్వకుర్తి జూనియర్ సివిల్ జడ్జి కావ్య జడా విధించడం జరిగిందని ఎస్సై మాధవరెడ్డి వెల్లడించారు. మద్యం తాగి వాహనాలు నడపరాదని ఎస్సై సూచించారు.

## డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఇద్దరికి జైలు శిక్ష, జరిమానా

### - చారకొండ ఎస వీరబాబు




**చారకొండ, సూర్య న్యూస్:** మండల కేంద్రంలో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై ఈనెల 11న ఎస? వీరబాబు ఆధ్వర్యంలో డ్రంకెన్ డ్రైవ్ నిర్వహించారు. వాహనాలు తనిఖీలు చేస్తుండగా మద్యం తాగి వాహనాలు నడుపుతు పట్టుబడిన గోకారంకు చెందిన ఇద్దం రమేశ్, డిండి మండలం వావిల్ కోల్ చెందిన ఓర్సు ఇద్దయ్యను కోర్టు కానిస్టేబుల్ సురేష్ గౌడ్ బుధవారం కల్వకర్తి సివిల్ కోర్టులో హాజరుపర్చగా జడ్జి కావ్య ఇద్దరికి ఒక్క రోజు జైలు శిక్షతో పాటు ఇద్దం రమేశ్ రూ. 600, ఓర్సు ఇద్దయ్యకు రూ. 100 జరిమాన విధించినట్లు ఎస్సై వీరబాబు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సై వీరబాబు మాట్లాడుతూ మద్యం తాగి వాహనాలు నడపడం వల్ల ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. మద్యం తాగి వాహనాలు నడిపితే జైలు శిక్షతో పాటు జరిమానా ఉంటుందని ఎస్సై పి వీరబాబు హెచ్చరించారు.

## మృతుల కుటుంబాలకు ఉప్పల ఆర్థిక సాయం.



**కల్వకుర్తి సూర్య న్యూస్ :** కల్వకుర్తి మండల పరిధిలోని జిల్లెల్ల గ్రామానికి చెందిన రేవెల్లి కృష్ణవేణి, తోటపల్లి బాలమణి, గుమ్మకొండ జంగయ్య, అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక బిఆర?స్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్,మిషన్ భగీరథ మాజీ వైస్ చైర్మన్, ఉప్పల వెంకటేష్ బాధిత కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ బుధవారం ఒక్కొక్కరికి మూడు వేల రూపాయల చొప్పున 9వేల రూపాయలు స్థానిక బిఆర?స్ నాయకులు ద్వారా బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య, మాజీ ఎంపీటీసీ శోభ శేఖర్ రెడ్డి, మాజీ ఉప సర్పంచ్ పాండు గౌడ్, బిఆర?స్ పార్టీ మూడవ వార్డు సభ్యులు ముత్యాల నరేష్, బిఆరస్ పార్టీ సీనియర్ నాయకులు ముత్యాల రమేష్, గౌడ సంఘం అధ్యక్షులు జంగయ్య, బిఆరస్ పార్టీ యువ నాయకులు గుమ్మకొండ రమేష్,యాదయ్య, ఈదమయ్యా, గుమ్మ కొండ వినయ్, కర్నాటి వెంకటేష్, పట్టపర్ల రామకృష్ణ, గుమ్మకొండ క్రాంతి ,ఆటో పాండు గౌడ్, కర్నాటి కృష్ణయ్య, గుమ్మకొండ లక్ష్మయ్య, తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం



**గోపాల్ పేటసూర్య:** గోపాలపేట గ్రామానికి చెందిన కర్రోళ్ల పెద్ద బాలస్వామి అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి స్థానిక సర్పంచి కర్రోళ్ల స్వప్న భాస్కర్ ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు ఆ కుటుంబానికి అందజేశారు పెద్దబాలస్వామి జడ్పిహెచస్ పాఠశాలలో అటెండర్గా పనిచేశారు ఈ కార్యక్రమంలో ఏంగరి గల్ల గల బాలచంద్రయ్య కర్రోళ్ల హనుమంతు కురుమయ్య బాలరాజు శేఖర్ వార్డు సభ్యులు విష్ణు బంగారిగల్లా బాలమశి క్షణ చల్లగాల్ల లక్ష్మయ్య తతలున్నారు.

## నాగర్‌కర్నూల్‌లో బిఆర్ఎస్ పార్టీకి బిగ్ షాక్



**నాగర్‌కర్నూల్, సూర్యన్యూస్:** నాగర్‌కర్నూల్ మున్సిపాలిటీ పరిధిలో మున్సిపల్ ఎన్నికలు సమీపించే సమయంలో బి.ఆర్.ఎస్ పార్టీకి పెద్ద షాక్ ఇచ్చారు ఆ పార్టీకి చెందిన 14వ వార్డు కు చెందిన మాజీ కౌన్సిలర్ ఖాజాఖాన్, 15వ వార్డు మాజీ కౌన్సిలర్ ఇసాక?హ్మద్,12వ వార్డు కు చెందినతిరుమల్ యాదవ్, 12వ వార్డు మాజీ కౌన్సిలర్ భర్త మోతికుమార్, పద్మావతి జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్ రావు,10వ వార్డు మాజీ కౌన్సిలర్ బాదం రమేష్, మార్కెట్ యార్డు ఖరీదు దారుల సంఘం అధ్యక్షుడు హ్రకీంవిశ్వప్రసాద్, పాలమూరి యాదయ్య, హరికృష్ణ,హమీద్ తదితరులు ఎమ్మెల్సీ కూచుకుళ్ళ దామోదర రెడ్డి, ఎమ్మెల్యే కూచుకుళ్ళ రాజేష్ రెడ్డి ల సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లు వీరందరికీ పార్టీ కండువాలు కప్పి కాంగ్రెస్ పార్టీ లోకి ఆహ్వానించారు.

## బడి బయటి పిల్లల సర్వే చేసి వారి తల్లిదండ్రులకు పిల్లలను బడికి పంపాలని విజ్ఞప్తి చేసిన ఉపాధ్యాయులు



**ధరూర్ సూర్య న్యూస్:** మండల పరిధిలోని దోర్నాల గ్రామంలో బడి బయటి పిల్లల సర్వేలో భాగంగా సిఆర్పి నర్సింలు, దోర్నాల ప్రధానోపాధ్యాయులు అరుంధతి మరియు అంగన్వాడీ టీచర్ తో కలిసి దోర్నాల ఆవాస ప్రాంతం నందు బడి బయటి పిల్లల సర్వే నిర్వహించి పిల్లలను గుర్తించడం మరియు ఉన్నత పాఠశాల మధ్యలో బడి మాంపి వేసిన వారిని గుర్తించి కూడా వారి తల్లిదండ్రులకు పలు సూచనలు ఇవ్వడం జరిగింది. అలాగే పిల్లల భవిష్యత్తు కొరకు మీరు కూడా పాటుపడి ఉపాధ్యాయులకు సహకరించలని అని కోరారు. పాఠశాలకు పంపాలని తల్లిదండ్రులను తెలియజేయడం జరిగింది.

## పేదలకు బట్టలు పంపిణీ చేసిన హెడ్ కానిస్టేబుల్ బండి బాల్ రాం




**పదర, సూర్యన్యూస్:** అమ్రాబాద్ మండలపరిధిలోని కుమ్మరోని పల్లి గ్రామానికి చెందిన హెడ్ కానిస్టేబుల్ బండి బాల్‌రాం బుధవారం నాడు నూతన గృహప్రవేశం సందర్భంగా 150 మంది పేదలకు బట్టలు పంపిణీ చేశారు. ఉద్యోగరీత్యా మహబూబ్నగర్‌లో ఉన్నప్పటికీ సొంత గ్రామంలో ఇల్లు ఉండాలని ఉద్దేశంతో ఇల్లు కట్టుకొని గృహ ప్రవేశం చేశారు. ఈ సందర్భంగా బంధుమిత్రులను. గ్రామస్తులను. స్నేహితులను ఆహ్వానించి ఆదిత్య అందించారు. అదేవిధంగా పేదలకు బట్టలను పంపించేశారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ బండి బాల్ రాం కుటుంబ సభ్యులు. బంధుమిత్రులు. గ్రామస్తులు. తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన సర్పంచ్



**కోడేరు, సూర్యన్యూస్:** మండలకేంద్ర ానికి చెందిన సాకలివెంకటయ్య మంగళవారం సింగోటం లక్ష్మీనరసింహ స్వామి దర్శనానికివెల్లి శ్రీవారి సముద్రంలో పడి ప్రమాదవశాత్తు మర ణించాడు. ఇట్టి విషయం తెలుసుకున్న సర్పంచ్ నడింపల్లి మహేశ్వర్ రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి ఐదు వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. అలాగే ఉపసర్పంచ్ మాసయ్య 50 కిలోల బియ్యం, ఆర్థిక సాయం అందజేశారు. బాధిత కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని వారు భరోసా కల్పించారు.

## రైతులు తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మార్కెట్ తేవాలి

### - మార్కెట్ సెక్రటరీ శివరాజు



**కల్వకుర్తి సూర్యన్యూస్:** రైతుల తమ ధాన్యాన్ని ఆరబెట్టుకొని మార్కెట్ కు తీసుకురావాలని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు. బుధవారం కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ యార్డులోని వేరుశనగ, కందులను పరిశీలించారు. వేరుశనగ గరిష్ట ధర 9599, మోడల్ ధర 9269, కనిష్ట ధర, 8150, అదేవిధంగా కందులు గరిష్ట, కనిష్ట ధర 6909, ధర పలికిందని మార్కెట్ సెక్రటరీ శివరాజ్ తెలిపారు, 77 మంది రైతులు, 688 క్వింటాల వేరుశనగ, కందులను మార్కెట్ యార్డులో విక్రయించడం జరిగిందని ఆయన పేర్కొన్నారు, దళారుల చేత రైతులు మోసపోవద్దని మార్కెట్ యార్డులోనే తమ ధాన్యాన్ని విక్రయించాలని ఆయన రైతులకు సూచించారు, రైతులకు వసతులు కల్పిస్తున్నట్లు సెక్రటరీ తెలిపారు.

## డిస్ట్రిక్ట్ టీమ్ సందర్శన, తనిఖీ



**కోడేరు, సూర్యన్యూస్:** మండలపరిధిలోని యుపిఎస్ పాఠశాలను డిస్ట్రిక్ట్ టీం సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రార్థన సమయం నుంచి మధ్యాహ్నం వరకు ఎఫ్ఎల్ఎస్- 3వ తరగతి ఇంగ్లీష్ బోధనను ప్రత్యక్షంగా పరిశీలించారు. అలాగే పాఠశాలకు సంబంధించిన ఉపాధ్యాయుల రికార్డులు, లెసన్ ప్లాన్లు, టీచర్ డైరీలు, ఎఫ్ ఎ 3 పేపర్స్, మిడ్టెన్ టెస్ట్ పేపర్స్,1-5 వరకు అన్ని పరీక్ష పత్రాలను, లైబ్రరీ, మిడ్ డే మీల్స్ రికార్డ్స్, ఇంకుడు గుంత, కిచెన్ గార్డెన్, టాయిలెట్స్, విద్యార్థుల అభ్యసన స్థాయి వంటి అంశాలను క్షుణ్ణంగా, సవివరంగా, తనిఖీ చేశారు. ఈ పరిశీలన సందర్భంగా బోధనలో నాణ్యత పెంపొందించేందుకు అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. ఈ సందర్శన పాఠశాల అకడమిక్ అభివృద్ధికి ఎంతో ఉపయోగకరంగా ఉంది అన్నారు. ఈకార్యక్రమంలో డిస్ట్రిక్ట్ టీం శివశంకర్ మరియు ప్రధానోపాధ్యాయులు సి. వెంకటయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పాఠశాలలను తనిఖీ చేసిన మండల విద్యాధికారి



**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను మండల విద్యాధికారి చంద్రశేఖర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాల రాయచేడు, ప్రాథమిక పాఠశాల పెనిమిల్లి, ప్రాథమిక పాఠశాల గువ్వలోనిపల్లి, ప్రాథమిక పాఠశాల లత్తిపూర్ పాఠశాలలను సందర్శించి విద్యా ప్రమాణాలు, బోధన విధానం, విద్యార్థుల హాజరు, మౌలిక వసతులపై సమగ్రంగా పరిశీలించారు. పాఠశాలలలో బోధన మరింత నాణ్యంగా ఉండేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు పూర్తి స్థాయిలో విద్య అందించాల్సిన బాధ్యత ఉందని ఎంఈఓ చంద్రశేఖర్ సూచించారు. అలాగే పాఠశాలల్లో పారిశుధ్యం, భద్రత, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును కూడా పరిశీలించారు. తనిఖీల్లో గుర్తించిన అంశాలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత ఉపాధ్యాయులకు ఆదేశాలు జారీ చేశారు.

# బిఆర్ఎస్ అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలి

## - మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అధ్యక్షులు నాగేశ్వరరావు



**లింగాల, సూర్య న్యూస్:** తమ ఉనికిని కాపాడుకోవడం కోసం బిఆర?స్ నాయకులు కాంగ్రెస్ పార్టీపై చేస్తున్న అసత్య ప్రచారాలను మానుకోవాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగేశ్వరరావు అన్నారు. టీపీపీసీ ఉపాధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ ఆదేశాల మేరకు బుధవారం శ్రీరంగాపురం గ్రామంలో కాట్రాజు శ్రీశైలం అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీరంగాపురం గ్రామంలో కాంగ్రెస్ ఖాళీ అని బిఆర్ఎస్ నాయకులు చేస్తున్న గ్లోబల్ ప్రచారంలో ఏమాత్రం నిజం లేదని, ఇటువంటి అసత్యవార్తలను కాంగ్రెస్ శ్రేణులు నమ్మొద్దని సూచించారు. బడుగు బలహీనవర్గాలకు అండగా నిలిచే కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని అన్నారు. నల్లమల ముద్దుబిడ్డ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోనే కాంగ్రెస్ ప్రజా పాలనలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాలలో అగ్రగామిగా నిలుస్తున్నదని అన్నారు. సీఎం సహకారంతో ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అచ్చంపేట నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం ప్రణాళిక బద్ధంగా కృషి చేస్తున్నారని అన్నారు. కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీకి వెన్నుముక లాంటివారని కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్త ఎదుగుదలకు కాంగ్రెస్ పార్టీ చేయూత ఇస్తుందని వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. బిఆరస్ పార్టీలో చేరారని చెప్పుకుంటున్న వాళ్ళు అసలు కాంగ్రెస్ పార్టీ వారు కాదని మొదటి నుంచీ బిఆర్ఎస్ సానుభూతి పరులేనని అన్నారు. ఇప్పటికి బీఆరస్‌లో ఉన్నవారేనే మళ్ళీ కండువాలు కప్పి భారీ చేరికలు కాంగ్రెస్ ఖాళీ అని ప్రచారం చేసుకోవడం బిఆరస్ పార్టీ దిగజారుడు రాజకీయానికి నిదర్శనమని విమర్శించారు. శ్రీరంగాపురం గ్రామ సర్పంచ్ శ్రీశైలం, నిజమైన కాంగ్రెస్ వార్డు మెంబర్లు, నాయకులు అందరూ కాంగ్రెస్ పార్టీలో ఉన్నారని,పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి ఉన్నారని అన్నారు. పదవుల కోసం పాకులాడే వారు కాదని, ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ సహకారంతో గ్రామ అభివృద్ధి ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నారని అన్నారు.సంక్షేమ పథకాలు, ప్రజా పాలన అందిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం పట్ల ప్రజలలో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు చేస్తున్న ప్రచారమని విమర్శించారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం సర్పంచ్ కాట్రాజు శ్రీశైలం, ఉప సర్పంచ్ రేణయ్య, ఎర్ర పెంట గోవిందు, లింగాల పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పూజారి వెంకటయ్య, మండల మహిళా అధ్యక్షురాలు ఇందిరమ్మ, అప్పాయి పల్లి మాజీ సర్పంచ్ రవీందర్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు చెంచేటి శివ, వెంకట్ నాయక్, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కేఎల్ఐ కాల్వ నిర్వహణ లోపంతో రైతులకు తీవ్ర ఇబ్బందులు




**ఉప్పునుంతల సూర్యన్యూస్:** ఉప్పునుంతల మండలం మామిళ్ళపల్లి గ్రామంలో కేఎల్ఐ కాల్వ సరైన నిర్వహణ లేకపోవడంతో కాల్వలో జమ్ము విస్తరించి నీటి ప్రవాహానికి అడ్డుగా మారింది. ఫలితంగా కాల్వ నీరు పొంగి పొర్లడంతో పక్కనున్న భూములు కోతకు గురై, ఇప్పటికే వేసిన పంటలు నీటి ప్రవాహానికి కొట్టుకుపోతున్నాయని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదేవిధంగా లక్ష్మాపూర్, పెద్దాపూర్ గ్రామాలకు కేఎల్ఐ కాల్వ నీరు సక్రమంగా చేరకపోవడంతో రైతులు సాగు చేసిన మొక్కజొన్న, వేరుశనగ పంటలకు తడలు వేయడానికి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. కాల్వలో పేరుకుపోయిన జమ్మును వెంటనే తొలగించి నీరు సాఫీగా ప్రవహించేలా చర్యలు తీసుకోవాలని రైతులు అధికారులను కోరుతున్నారు. ఈ విషయమై కేఎల్ఐ డీఈ మాణిక్ ప్రభును సూర్య ప్రతినిధి సంప్రదించగా, కాల్వలో పేరుకుపోయిన జమ్మును తొలగించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు.

## ఇందిరమ్మ ఇండ్ల ప్రొసిడింగ్ పత్రాలు పంపిణీ



**మాగనూరు సూర్యన్యూస్:** మంత్రి డాక్టర్ వాకిటిశ్రీహరి ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని పర్మన్‌దొడ్డి గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ పాత్రాలను లబ్ధిదారులకు కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ గౌడ్ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పేదవాడి సొంతింటి కల నిజం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదన్నారు. ఈ కార్యక్రమంలో పర్మాన్ దొడ్డి సర్పంచ్ వెంకటేష్, ఎంపీడీవో శ్రీనివాసులు, పంచాయతీ సెక్రెటరీ రవికుమార్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు శివరాం రెడ్డి, వెంకట్రెడ్డి, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు కమిటీ సభ్యులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక సూర్య లో
పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్,
కౌకుంట్ల, రాజాపూర్, మిడ్జిల్, మూసాపేట, దేవరకద్ర రూరల్
వనపర్తి జిల్లా : వనపర్తి రూరల్, పాన్‌గల్, ఖిల్లఘణపురం
నాగర్‌కర్నూల్ జిల్లా : బల్మూర్, మన్ననూర్,
కొల్లాపూర్, పెంట్లవెల్లి, తాడూరు, తిమ్మాజిపేట,
జోగులాంబగద్వాల జిల్లా :
ఎర్రవల్లి, వడ్డేపల్లి, మానోపాడు
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757